# నోట్ ఆన్ సేఫ్ గార్డ్స్ చట్టంగా మారి.. రాష్ట్రం పేరు మార్చి!




### ఫిబ్రవరి 6 తరువాయి

**15. పెద్ద మనుషుల ఒప్పందానికి సంబంధించి కింది వాక్యాలను పరిశీలించండి.**

1. పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం భవిష్యత్తులో జరిగే నియామకాలన్నీ జనాభా ప్రాతిపదికనే జరుగుతాయి
2. రాష్ట్రపతి ఉత్తర్వుల అమలులో జరుగుతున్న పొరపాట్లను సరిదిద్ది, తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను నివారించే నిమిత్తం జీవో నం. 610ను విడుదల చేసింది
3. పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం రాష్ట్ర కేబినెట్‌లో ఇరు ప్రాంతాలకు ఆంధ్రా- తెలంగాణ ప్రాంతాల వారికి మంత్రి పదవులు 50:50 నిష్పత్తిలో ఉండాలి
4. 1953లో భారత ప్రభుత్వం జస్టిస్ ఫజల్ అలీ నేతృత్వంలో రాష్ట్రాల పునర్విభజన కమిషన్‌ను నియమించింది

**పై వాక్యాల్లో సరైనది ఏది?**

ఎ) 1, 2 సరైనవి  బి) 1, 2, 4 సరైనవి
సి) 2, 3 సరైనవి  డి) పైవన్నీ

**జవాబు : బి**

**వివరణ –**

- రాష్ట్రానికి సంబంధించిన కేంద్ర, రాష్ట్ర సాధారణ పరిపాలనా వ్యయం ఆంధ్ర, తెలంగాణ జనాభా నిష్పత్తి ప్రకారం భరించాలి. ముఖ్యంగా తెలంగాణ మిగులు నిధులు ఆ ప్రాంత అభివృద్ధికే కేటాయించాలి. 5 సంవత్సరాల వరకు ఈ ఏర్పాటు ఉండాలి. ఆ తరువాత తెలంగాణ శాసన సభ్యులు కోరిన పక్షంలో ఈ గడువును మరో ఐదు సంవత్సరాలు పొడిగించవచ్చు.
- రాష్ట్ర శాసనసభలో తెలంగాణ సభ్యులు నిర్ణయించిన విధంగానే మద్య నిషేధం అమలు చేయాలి
  - ఏకీకరణ కారణంగా, ఉద్యోగాలు తగ్గించాల్సి వస్తే ఈ తగ్గింపు జనాభా నిష్పత్తి ప్రకారం జరగాలి ముున్ముందు రాబోయే ఉద్యోగాలు రెండు ప్రాంతాల జనాభా ప్రాతిపదికపై ఉండాలి.
- ఐదేళ్లపాటు తెలంగాణలో పరిపాలన, న్యాయశాఖల్లో ఉర్దూ భాషకున్న స్థానం కొనసాగాలి. తరువాత ప్రాంతీయ మండలి ఈ అంశాన్ని చర్చించి, అవసరమైతే సవరించవచ్చు. ఉద్యోగంలో చేరిన రెండేళ్లలోగా తెలుగు నేర్చుకోవాలనే నియమం ఉండవచ్చు.
- తెలంగాణలో జనాభా నిష్పత్తి ప్రకారం నిర్ణయించిన ఉద్యోగాల్లో చేరడానికి అభ్యర్థులు ఆ ప్రాంతంలో 12 సంవత్సరాలు నివాసం ఉండి ఉండాలి.
- తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఒక ప్రాంతీయ సంఘం ఉండాలి
- తెలంగాణ ప్రాంతంలోని వ్యవసాయ భూముల అమ్మకం, ప్రాంతీయ సంఘం ఆధీనంలో ఉండాలి
- ఈ ప్రాంతీయ సంఘంలో 20 మంది సభ్యులు ఉండాలి. తెలంగాణలోని తొమ్మిది జిల్లాల ప్రతినిధులుగా 9 మంది శాసనసభ్యులను శాసనసభ ఎన్నుకోవాలి. సభలోని తెలంగాణ సభ్యులు పార్లమెంట్ నుంచి గానీ, అసెంబ్లీ నుంచి గానీ, ఆరుగురు సభ్యులను ఎన్నుకొంటారు. ముఖ్యమంత్రి, స్పీకర్ మినహా తెలంగాణ ప్రాంతానికి చెందిన మంత్రులంతా ఈ సంఘంలో సభ్యులుగా ఉంటారు.
- ప్రాంతీయ సంఘాన్ని రాజ్యాంగంలో 371 ఆర్టికల్ ప్రకారం రాష్ట్రపతి నియమిస్తారు. అందువల్ల ఇది చట్టబద్ధమైన సంస్థ. ప్రణాళికా రచన, అభివృద్ధి వ్యవహారాలు, నీటి పారుదల, ఇతర వ్యవసాయ పథకాలు, పారిశ్రామికాభివృద్ధి, తెలంగాణలో ఉద్యోగాలు, ప్రజారోగ్యం, మద్యపాన నిషేధం వంటి అంశాలను ప్రాంతీయ సంఘం పరిశీలించి సముచిత నిర్ణయాలు తీసుకొంటుంది. రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రాంతీయ సంఘానికి మధ్య అభిప్రాయ భేదం కలిగితే తుది నిర్ణయం కోసం, కేంద్ర ప్రభుత్వానికి నివేదించవచ్చు. ఈ ఏర్పాటు మధ్యలో, మరో ఒప్పందం లేకపోతే సమీక్ష పది సంవత్సరాల తరువాత జరుగుతుంది.
- మంత్రి వర్గ నిర్మాణంలో ఆంధ్ర ప్రాంతం నుంచి 60 శాతం, తెలంగాణ ప్రాంతం నుంచి 40 శాతం ఉండాలి. తెలంగాణ ప్రాంతం నుంచి ముస్లిం మంత్రి కూడా ఉండాలి.
- హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు 1962 వరకు తెలంగాణకు ప్రత్యేక కాంగ్రెస్ కమిటీ ఉండాలని కోరుతున్నారు. దీనికి ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షులు అభ్యంతరం తెలియజేయలేదు.

**16. పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం కింది శాఖల్లో ఏ రెండింటిని తెలంగాణ వారికి కేటాయించాలి.**

ఎ. హోం, ఆర్థిక, రెవెన్యూ, విద్య, వాణిజ్యం, పరిశ్రమలు
బి. హోం, రెవెన్యూ, పరిశ్రమలు, విద్య, ప్లానింగ్
సి. హోం, ఆర్థిక, రెవెన్యూ, ప్లానింగ్, అభివృద్ధి, వాణిజ్యం, పరిశ్రమలు
డి. ఆర్థిక, విద్యుచ్ఛక్తి, పరిశ్రమలు, విద్య, రూరల్ డెవలప్‌మెంట్

**జవాబు : సి**

**వివరణ :**

- రాష్ట్రానికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర సాధారణ పరిపాలనా వ్యయం ఆంధ్ర, తెలంగాణ జనాభా నిష్పత్తి ప్రకారం భరించాలి. ముఖ్యంగా తెలంగాణ మిగులు నిధులు ఆ ప్రాంత అభివృద్ధికే కేటాయించాలి. 5 సంవత్సరాల వరకు ఈ ఏర్పాటు ఉండాలి. ఆ తరువాత తెలంగాణ శాసన సభ్యులు కోరిన పక్షంలో ఈ గడువును మరో ఐదు సంవత్సరాలు పొడిగించవచ్చు.
- ప్రణాళికా రచన, అభివృద్ధి వ్యవహారాలు, నీటి పారుదల, ఇతర వ్యవసాయ పథకాలు, పారిశ్రామికాభివృద్ధి, తెలంగాణలో ఉద్యోగాలు, ప్రజారోగ్యం, మద్యపాన నిషేధం వంటి అంశాలను ప్రాంతీయ సంఘం పరిశీలించి సముచిత నిర్ణయాలు తీసుకొంటుంది.
- రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రాంతీయ సంఘానికి మధ్య అభిప్రాయ భేదం కలిగితే తుది నిర్ణయం కోసం, కేంద్ర ప్రభుత్వానికి నివేదించవచ్చు. ఈ ఏర్పాటు మధ్యలో, మరో ఒప్పందం లేకపోతే సమీక్ష పది సంవత్సరాల తరువాత జరుగుతుంది.
- ముఖ్యమంత్రి ఆంధ్ర ప్రాంతం వారైతే, ఉపముఖ్యమంత్రి తెలంగాణ వారై ఉండాలి. తెలంగాణ వ్యక్తి ముఖ్యమంత్రి అయితే కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది. హోం, ఆర్థిక, రెవెన్యూ, ప్రణాళికాభివృద్ధి, వాణిజ్య, పారిశ్రామిక శాఖల్లో కనీసం రెండైనా తెలంగాణ వారికి ఇవ్వాలి.

**17. తెలంగాణ ప్రాంతీయ కమిటీ మూడు స్థాయీ ఉపసంఘాలను ఏర్పాటు చేసింది. అవి**

1. స్థానిక పాలన, ప్రజారోగ్య సాయీ ఉపసంఘం
2. విద్యా విషయ స్థాయీ ఉపసంఘం
3. అభివృద్ధి విషయాల స్థాయీ ఉపసంఘం

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**

ఎ) 1, 2 సరైనవి  బి) 1, 3 సరైనవి
సి) 2, 3 సరైనవి  డి) పైవన్నీ

**జవాబు : ఎ**

**వివరణ –** తెలంగాణ ప్రాంతీయ కమిటీ మూడు స్థాయీ ఉపసంఘాలను ఏర్పాటు చేసింది. అవి

1. స్థానిక పాలన, ప్రజారోగ్య స్థాయీ ఉపసంఘం
2. విద్యా విషయ స్థాయీ ఉపసంఘం
3. అభివృద్ధి విషయాల స్థాయీ ఉపసంఘం

**18. తెలంగాణ ప్రాంతీయ కమిటీ అధికారాలు, విధులు గురించి కింది వాక్యాలను పరిశీలించండి.**

1. తెలంగాణ ప్రాంత ప్రాథమిక, మాధ్యమిక విద్యాభివృద్ధిని పరిశీలించి అవసరమైన అభివృద్ధి ప్రణాళికలను రూపొందిస్తుంది
2. తెలంగాణ ప్రాంతంలోని విద్యా సంస్థల్లో ప్రవేశాలను నియంత్రిస్తుంది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**

ఎ) 1 సరైనది  బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి  డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ –** తెలంగాణ ప్రాంతీయ కమిటీ అధికారాలు, విధులు

- తెలంగాణ ప్రాంతంలోని వ్యవసాయ భూముల అమ్మకాలకు తెలంగాణ ప్రాంతీయ కమిటీ ఆమోదం తప్పనిసరి. భూమి అమ్మకాలు మొత్తం తెలంగాణ ప్రాంతీయ కమిటీ నియంత్రణలో ఉంటాయి
- రాష్ట్ర శాసనసభ రూపొందించిన సాధారణ ప్రణాళిక, అభివృద్ధి సంస్థలు, జిల్లా బోర్డు, జిల్లా సంస్థలకు సంక్రమించే రాజ్యాంగబద్ధ అధికారాలను పరిశీలిస్తుంది
- తెలంగాణ ప్రాంత ప్రాథమిక, మాధ్యమిక విద్యాభివృద్ధిని పరిశీలించి అవసరమైన అభివృద్ధి ప్రణాళికలను రూపొందిస్తుంది
- తెలంగాణ ప్రాంతంలోని విద్యా సంస్థల్లో ప్రవేశాలను నియంత్రిస్తుంది
- మద్యపాన నిషేధం విషయాన్ని పరిశీలించి సలహాలిస్తుంది
- కుటీర చిన్నతరహా పరిశ్రమలు, వ్యవసాయం, సహకార సంఘాలు, మార్కెట్లు, సంతలు వంటివి కూడా తెలంగాణ ప్రాంతీయ కమిటీ పరిధిలోకి వస్తాయి. తెలంగాణ ప్రాంతంలోని ఉద్యోగ నియామకాలను సైతం తెలంగాణ ప్రాంతీయ కమిటీ పరిశీలిస్తుంది.

**19. ఆంధ్రప్రదేశ్ అవతరణ తర్వాత ఏర్పడిన మొదటి మంత్రి వర్గం గురించి కింది వాక్యాలను పరిశీలించండి.**

1. నీలం సంజీవరెడ్డి – ముఖ్యమంత్రి, జనరల్ అడ్మినిస్ట్రేషన్, హోం, ప్లానింగ్, రవాణా
2. కేవీ రంగారెడ్డి – రెవెన్యూ శాఖ
3. కళా వెంకటరెడ్డి – ఆర్థిక శాఖ, అమ్మకం పన్నులు, భూ సంస్కరణలు
4. జేవీ నర్సింగారావు – విద్యుచ్ఛక్తి, నీటిపారుదల

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**

ఎ) 1, 2 సరైనవి  బి) 1, 3 సరైనవి
సి) 2, 4 సరైనవి  డి) పైవన్నీ

**జవాబు : డి**

**వివరణ –**

1. నీలం సంజీవరెడ్డి – ముఖ్యమంత్రి, జనరల్ అడ్మినిస్ట్రేషన్, హోం, ప్లానింగ్, రవాణా
2. కేవీ రంగారెడ్డి – రెవెన్యూ శాఖ
3. కళా వెంకటరెడ్డి – ఆర్థిక శాఖ, అమ్మకం పన్నులు, భూ సంస్కరణలు
4. జేవీ నర్సింగారావు – విద్యుచ్ఛక్తి, నీటిపారుదల

**20. కింది వాక్యాలను పరిశీలించండి.**

1. రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ సంతకంతో పెద్దమనుషుల ఒప్పందం 'నోట్ ఆన్ సేఫ్ గార్డ్స్' పేరుతో చట్టంగా మారింది
2. ఆంధ్ర, తెలంగాణ ప్రాంత నాయకుల సమావేశంలో కొత్త రాష్ట్రం పేరును ఆంధ్ర-తెలంగాణ అని నిర్ణయించారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**

ఎ) 1 సరైనది  బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి  డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ –** ఆంధ్రప్రదేశ్ అవతరణ 1956, ఆగస్టు 10న పెద్దమనుషుల ఒప్పందంలోని అంశాలకు సంబంధించి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బీఎన్ డాతర్ ఒక నోటీసు లోక్‌సభకు, అదే నోటు ఆంధ్రరాష్ట్రం అసెంబ్లీకి కూడా పంపించారు. ఈ బిల్లులో తెలంగాణకు కల్పించిన పరిరక్షణలను 'నోట్ ఆన్ సేఫ్ గార్డ్స్' అనే పేరుతో పేర్కొన్నారు.

- 1956, ఆగస్టు 14న ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు సంతకంతో ఒప్పంద పత్రం విడుదలైంది. రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ సంతకంతో పెద్దమనుషుల ఒప్పందం 'నోట్ ఆన్ సేఫ్ గార్డ్స్' పేరుతో చట్టంగా మారింది. ఆంధ్ర, తెలంగాణ ప్రాంత నాయకుల సమావేశంలో కొత్త రాష్ట్రం పేరును ఆంధ్ర-తెలంగాణ అని నిర్ణయించారు. బిల్లులో ఆ విధంగానే పేర్కొన్నారు. కానీ, బిల్లు సెలెక్ట్ కమిటీ పరిశీలనలో రాష్ట్రం పేరును ఆంధ్రప్రదేశ్‌గా మార్చారు. ఇందుకు ఆంధ్రుల ఒత్తిడే కారణం అని తేలింది.

**21. కింది వాక్యాలను పరిశీలించండి.**

1. 1958లో రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా ఆంధ్రలో తెలంగాణ ప్రాంతీయ కమిటీని ఏర్పరిచారు
2. ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి తెలంగాణ ప్రాంతీయ కమిటీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**

ఎ) 1 సరైనది  బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి  డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : ఎ**

**వివరణ –** 1958లో రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతీయ కమిటీని ఏర్పరిచారు. ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి తెలంగాణ ప్రాంతీయ కమిటీ కార్యవర్గాన్ని ఏర్పటు చేయలేదు.

- ఈ సంఘానికి చట్టబద్ధత కల్పించినప్పటికీ దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1960లో కార్యవర్గాన్ని నియమించాడు. తద్వారా తెలంగాణ ప్రాంతీయ సంఘం ప్రాణం పోసుకుంది.

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



### విద్య, ఉద్యోగ సమాచారం

#### హెవీ వెహికల్స్ ఫ్యాక్టరీలో..

**చెన్నై ఆవడిలోని ఆర్మ్‌డ్ వెహికల్ నిగం లిమిటెడ్ (ఏవీఎన్ఎల్)లో ఫిక్స్‌డ్/కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 32
- పోస్టులు: కన్సల్టెంట్, సీనియర్ డిజైన్ ఇంజినీర్, మేనేజర్, ప్రొడక్షన్ ఇంజినీర్, క్వాలిటీ ఇంజినీర్
- విభాగాలు: సైబర్ సెక్యూరిటీ, ఎలక్ట్రికల్, మెకానికల్
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: ఫిబ్రవరి 28
- వెబ్‌సైట్: www.avnl.co.in

#### నేవల్ అకాడమీలో..

**కేరళ ఎజిమలలోని ఇండియన్ నేవల్ అకాడమీ (ఐఎన్ఏ)లో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 270
- పోస్టులు: షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్
- విభాగాలు: ఎగ్జిక్యూటివ్ బ్రాంచీ, పైలట్, లాజిస్టిక్స్, ఎడ్యుకేషన్, ఎలక్ట్రికల్, ఇంజినీరింగ్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఫిబ్రవరి 25
- వెబ్‌సైట్: http://https//www.joinindiannavy.gov.in

#### వరంగల్ నిట్‌లో...

**వరంగల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 5
- పోస్టులు: ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్, రీసెర్చ్ అసోసియేట్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఈ-మెయిల్ ద్వారా
- చివరితేదీ: ఫిబ్రవరి 25
- వెబ్‌సైట్: https://nitw.ac.in

#### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్-1 : జనరల్ స్టడీస్, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

---

# ఎర్రనేలలు ఏ పంటకు అనుకూలంగా ఉంటాయి?

గ్రూప్స్ ప్రత్యేకం
**పాలిటీ**

### భారతదేశం- నేలలు

**1. అధిక ఉష్ణోగ్రతలు అధిక వర్షపాతం ఏకాంతరంగా ఉండే ప్రాంతాల్లో ఏర్పడే నేలలు?**

1. లాటరైట్ నేలలు
2. నల్లరేగడి నేలలు
3. ఎర్రనేలలు
4. పర్వత నేలలు

**2. కింది వాటిని జతపరచండి?**

ఎ. ఒండలి నేలలు — 1. ఎగువ పీఠభూమి
బి. నల్లనేలలు — 2. మధ్య పీఠభూమి
సి. ఎర్రనేలలు — 3. దక్కన్ పీఠభూమి
డి. లాటరైట్ — 4. నదీ పరీవాహక ప్రాంతం

1. ఎ-4, బి-3, సి-1, డి-2
2. ఎ-4, బి-2, సి-3, డి-1
3. ఎ-1, బి-2, సి-3, డి-4
4. ఎ-4, బి-3, సి-2, డి-1

**3. కింది వానిలో సరిఐనది కానిది ఏది?**

1. ఎర్ర నేలల్లో ఇనుము ఎక్కువగా ఉంటుంది
2. నల్ల నేలల్లో ఫాస్పరస్ ఎక్కువగా ఉంటుంది
3. నల్ల నేలల్లో పొటాష్ ఎక్కువగా ఉంటుంది
4. ఏదీ కాదు

**4. గంగా, సింధూ మైదానాల ముఖ్యమైన లక్షణం ఏది?**

1. హిమాలయాల వల్ల ఏర్పడ్డాయి
2. హ్యూమస్ ఎక్కువ
3. ద్వీపకల్పం వల్ల ఏర్పడ్డాయి
4. ఏదీకాదు

**5. గంగా-సింధూ మైదానాలు సారవంతంగా ఉండటానికి కారణాలేవి?**

1. అధిక వర్షపాతం& అడవులు
2. పర్వతాల నుంచి నదులు తెచ్చిన మట్టి
3. నీటి పారుదల సౌకర్యాలు
4. ఏదీ కాదు

**6. కింది వాటిలో ఏ నేలలు పూర్వకాలం నుంచి అతి ఎక్కువగా ఉపయోగపడుతున్నాయి?**

1. ఒండలి  2. ఎర్ర
3. నల్ల, ఒండలి
4. నల్ల, ఎర్ర



**7. భూమి పై పొరలపై లవణాలు ఏర్పరచడాన్ని ఏమంటారు?**

1. పడ్జోలైజేషన్  2. గ్లైజేషన్
3. లైటరైజేషన్  4. కాల్సిఫికేషన్

**8. గాలి ద్వారా నేలకోత నివారణకు ఉపయోగించేది?**

ఎ. టెరెసి వ్యవసాయం
బి. గాలి నివారణ పద్ధతి
సి. వృక్షాలను తీసివేయడం
డి. బి, సి, డి

1. ఎ, బి, డి  2. బి, సి, డి
3. ఎ, బి  4. బి, డి

**9. ఏ రకమైన నేలలకు ఉపరితలంపై సేంద్రీయ పదార్థాలుంటాయి?**

1. పీటా
2. అల్యూవియల్
3. లాటరైట్  4. ఎర్రనేలలు

**10. లాటరైట్ అత్యధికంగా కేంద్రీకృతం చెందిన రాష్ట్రం ఏది?**

1. గుజరాత్  2. రాజస్థాన్
3. ఒడిశా  4. జమ్మూకశ్మీర్

**11. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**

ప్రతిపాదన (ఎ): పారే నీళ్లు, పవనాల మూలంగా భూమి పై పొర కొట్టుకుపోవడాన్ని భూ క్రమక్షయం అంటారు
కారణం (ఆర్): ఒండ్రు మట్టి నేలలు సారవంతంగా ఉండి అన్ని రకాల పంటలు సేద్యానికి అనువుగా ఉంటాయి

1. ఎ, ఆర్ వైయక్తికంగా ఒప్పు.. ఎ, ఆర్‌కు సరైన వివరణ
2. ఎ, ఆర్ వైయక్తికంగా ఒప్పు.. ఎ, ఆర్ కు సరైన వివరణ కాదు
3. ఎ ఒప్పు, ఆర్ తప్పు
4. ఎ తప్పు, ఆర్ ఒప్పు

**12. దేశంలో అత్యధిక ప్రాంతాన్ని ఏ రకపు నేలలు ఆవరించి వున్నాయి?**

1. ఒండ్రు నేలలు
2. లాటరైట్ నేలలు
3. ఎర్ర నేలలు
4. నల్లరేగడి నేలలు

**13. మృత్తికా క్రమక్షయాన్ని అరికట్టడానికి ప్రభుత్వం ఏ పద్ధతులను ప్రోత్సహిస్తుంది?**

ఎ. వ్యవసాయంపై ఒత్తిడి తగ్గించడం
బి. పంట మార్పిడి పద్ధతి
సి. కాంటూర్ బండింగ్
డి. వనీకరణ

1. ఎ, బి  2. బి, సి
3. ఎ, డి  4. సి, డి

**14. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**

ప్రతిపాదన (ఎ): బసాల్ట్ శిలల శైథిల్యం వల్ల నల్లరేగడి భూములు ఏర్పడ్డాయి
కారణం (ఆర్): నల్లరేగడి భూములు అధిక తేమను నిలుపుకొనే సామర్థ్యం గలవి

**సరైన జవాబును ఎంపిక చేయండి?**

1. ఎ, ఆర్ రెండు నిజం (ఎ)కు (ఆర్) సరైన వివరణ
2. (ఎ), (ఆర్) రెండు నిజం, (ఎ)కు (ఆర్) సరైన వివరణ కాదు
3. (ఎ) నిజం, (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) నిజం

**15. ఎర్రనేలలు ఏ పంటకు అనుకూలంగా ఉంటాయి?**

1. చిరుధాన్యాలు
2. లాటరైట్ నేలలు
3. ఎర్రనేలలు
4. నల్లరేగడి నేలలు

**16. నల్ల నేలలను తక్కువగా దున్నటం అవసరం ఎందుకంటే?**

1. అతి సారవంతమైనవి
2. అవి లావా నుంచి పుట్టినవి
3. వీటిలో చాలా ఇనుము , అల్యూమినియం సమ్మేళనాలు ఉంటాయి
4. అవి ఎండినప్పుడు పగుళ్లు ఏర్పడుతాయి

**17. ప్రపంచ పృథ్వీ దినం?**

1. ఏప్రిల్ 22  2. మార్చి 22
3. ఫిబ్రవరి 22  4. జనవరి 22

**18. ఎర్ర నేలలు అధికంగా కనిపించే రాష్ట్రాలు?**

1. పంజాబ్, హర్యానా
2. హిమాచల్ ప్రదేశ్ , జమ్మూకశ్మీర్
3. రాజస్థాన్, గుజరాత్
4. తమిళనాడు , ఆంధ్రప్రదేశ్

**19. నల్లరేగడి ప్రాంతం ఎక్కువగా ఉన్న రాష్ట్రం?**

1. అసోం  2. బీహార్
3. పంజాబ్  4.మహారాష్ట్ర

**20. కింది వాటిలో ఏ రకపు భూమి తడిగా ఉన్నప్పుడు పొంగి, పొడిగా ఉన్నప్పుడు పగుళ్లు ఏర్పడును?**

1. ఒండలి భూమి
2. లాటరైట్ భూమి
3. నల్లరేగడి భూమి
4. ఎర్రభూమి

**21. అరణ్యాలు నాశనం కావడం వల్ల కలిగే నష్టం?**

1. వృక్ష సంపద నశించడం
2. నేల క్రమక్షయం
3. మూలకాలు తొలగిపోవడం
4. వర్షపాతం తగ్గడం

**22. ఎర్రనేలలు ఏ పంటకు అనుకూలంగా ఉంటాయి?**

1. చిరుధాన్యాలు  2. పప్పుధాన్యాలు
3. వాణిజ్య పంటలు  4. తోట పంటలు

**23. 'జల పట్టిక' దేన్ని సూచిస్తుంది?**

1. అల్పగాఢత ఉన్న మండలం
2. అధికంగా ఉన్న మండలం
3. భూ గర్భంలో కాలువల రూపంలో ప్రవహించే నీరు
4. పారగమ్యం గల, పారగమ్యం లేని రాళ్లు స్పర్శించే మండలం

**24. పంజాబ్ నుంచి అసోం వరకు విస్తరించి ఉన్న ఇండో-గంగా మైదానంలో ఏ రకమైన నేలలు ఉన్నాయి ?**

1. బ్లాక్ నేలలు  2. రెడ్ నేలలు
3. లాటరైట్ నేలలు
4. అల్యూవియల్ నేలలు

**25. 'ఇండో -గ్యాంగ్‌టిక్' మైదానంలో సాధారణంగా లభించే మట్టి ఏది?**

1. నల్లరేగడి  2. ఎర్రరేగడి
3. ఒండ్రు మట్టి  4. ఎడారి

**26. నేల పగుళ్లను నివారించేది?**

1. పార్కులు ఉద్యానవనాలు
2. వర్షాలు  3. గాలులు
4. నదులు

**27. 'వరల్డ్ వైడ్ ల్యాండ్ డే'గా ఏ రోజున గుర్తించారు?**

1. ఫిబ్రవరి 14  2. ఫిబ్రవరి 2
3. ఫిబ్రవరి 28  4. ఫిబ్రవరి 29

**28. దేశంలో అత్యంత పెద్దది- అత్యంత ప్రధానమైన నేలమార్గం?**

1. అల్యూవియల్ సాయిల్
2. బ్లాక్ సాయిల్  3. రెడ్ సాయిల్
4. లాటరైట్ సాయిల్

**29. అగ్నిపర్వతాల నుంచి వెలువడిన లావా నిక్షేపణాల ఫలితంగా ఏర్పడిన మృత్తిక?**

1. ఎర్ర కంకర మృత్తిక
2. నల్ల మృత్తిక  3. ఎర్ర మృత్తిక
4. ఒండ్రు మట్టి మృత్తిక

**30. ఇనుము ఆక్సైడ్ వల్ల ఉండే నేల రంగు?**

1. రేగర్  2. బంగర్
3. ఎర్రమట్టి  4. ఆల్కలైన్

**31. ఏ భూమికి తక్కువ ఎరువులు అవసరమవుతాయి?**

1. నల్లరేగడి  2. లోమిభూమి
3. లాటరైట్ భూమి
4. అల్యూవియల్ భూమి

**32. ఖాదర్ నేలలు ఎక్కడ ఉంటాయి?**

1. ఎక్కువ ఎత్తయిన వాలులు
2. తక్కువ చదరంగా ఉండే ప్రాంతాలు
3. ఇన్‌పేడ్‌మంట్ మైదానాలు
4. వరద మైదానాలు

**33. ఇండియాలో నేలల రకాలు?**

1. అల్యూవియల్ నేలలు
2. బ్లాక్ నేలలు  3. రెడ్ నేలలు
4. పైవన్నీ

**34. హ్యూమస్ అధికంగా ఉండే చెర్నోజెమ్ రేగడి భూములు ఉన్న ప్రాంతం?**

1. అమెజాన్ తీరం
2. ఈజిప్ట్
3. ఉక్రెయిన్  4. గంగా తీరం

**35. కింది వాటిలో నిర్మూలనం దేనిపై భయంకరమైన ప్రభావాన్ని చూపిస్తాయి?**

1. పచ్చిక బీడుల విస్తీర్ణాన్ని పెంచడంపై
2. సూర్యరశ్మిపై
3. మృత్తిక సంరక్షణ
4. మృత్తిక క్రమక్షయం

**36. మృత్తిక నేలల్లోని పొరలను ఏమంటారు?**

1. హార్ట్ ప్యాన్స్  2. ప్రొఫైల్
3. పెడకల్స్  4. హారైజెన్స్

**37. కింది భూముల్లో దేన్ని నల్లరేగడి భూములని కూడా పేర్కొంటారు?**

1. తుండా భూములు
2. చెర్నోజెమ్ భూములు
3. ప్రయరీ భూములు
4. లాటరైట్ భూములు

**38. 'రెగర్' అనే పదం కింది వాటిలో ఒకదానికి నిర్దేశించబడుతుంది?**

1. డెల్టా ఒండ్రు మృత్తికలు
2. లాటరైట్ మృత్తికలు
3. నల్లరేగడి మృత్తికలు
4. ఎర్ర పీతవర్ణం

**39. ఇండియాలో వీట రకం భూసారం కలిగిన నేలలు ఎక్కువగా ఎక్కడ ఉన్నాయి?**

1. బీహార్  2. ఒడిశా
3. కేరళ  4. గుజరాత్

**40. దేశంలో లాటరైట్ మృత్తికలు ఏ ప్రాంతంలో లభ్యమవుతాయి?**

1. గంగా మైదానం
2. పశ్చిమ కనుమలు
3. పంజాబ్ మైదానం
4. మల్వా పీఠభూమి

**41. మట్టినుంచి మినరల్స్ అధికంగా వచ్చే అత్యంత ప్రభావ వంతమైన సేద్యపు పద్ధతి ఏది?**

1. ఒక ఆకృతిలో దున్నడం
2. టెర్రసింగ్
3. పంట మార్పిడి
4. దుక్కి చేయడం

**42. దేశంలో దక్కన్ ప్రాంతంలో అతి ముఖ్యమైన నేల రకం?**

1. ఎరుపు నేలలు
2. నల్లమట్టి నేలలు
3. లాటరైట్ నేలలు
4. ఒండ్రు నేలలు

**43. తేయాకు సాగుకు అనువైన భూమి?**

1. ఎర్ర నేలలు  2. నల్ల నేలలు
3. ఒండ్రు నేలలు  4. జేగురు నేలలు

**44. కింది వాటిలో ఏ రాష్ట్రం ఒండ్రుమట్టి నేలలు ఉండవు?**

1. తమిళనాడు  2. మధ్యప్రదేశ్
3. ఒడిశా  4. పశ్చిమబెంగాల్

**45. లాటరైట్ నేలలు ఏ రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నాయి?**

1. తమిళనాడు  2. కర్ణాటక
3. ఒడిశా  4. పైవన్నీ

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1.1 | 2.4 | 3.2 | 4.1 | 5.2 |
| 6.1 | 7.4 | 8.3 | 9.1 | 10.3 |
| 11.2 | 12.1 | 13.4 | 14.2 | 15.2 |
| 16.4 | 17.1 | 18.4 | 19.4 | 20.3 |
| 21.2 | 22.2 | 23.3 | 24.4 | 25.3 |
| 26.1 | 27.2 | 28.3 | 29.2 | 30.3 |
| 31.1 | 32.4 | 33.4 | 34.3 | 35.4 |
| 36.4 | 37.2 | 38.3 | 39.3 | 40.2 |
| 41.3 | 42.2 | 43.4 | 44.2 | 45.4 |

ఆంజనేయులు
ఫ్యాకల్టీ, ఏకేఆర్ స్టడీ సర్కిల్
వికారాబాద్